Power of Journalism

# పవర్ ఆఫ్ జర్నలిజం

/PJNEWS www.pjnewslive.com

PJ NEWS

Circulated at : Hyderabad, Guntur, Vijayawada, Prakasam, Anantapur, Nellore, YSR Kadapa, Visakhapatnam, East & West Godavari Districts.

అమరావతి | ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | బుధవారం 19 జూలై 2023 | సంపుటి : 9 | సంచిక : 80 | పేజీలు : 4 | వెల : రూ. 2/-

# ఇక ఇండియా వర్సెస్ ఎన్డీయే

**బీజేపీకి పోటీగా మహాకూటమికి ఇండియన్ నేషనల్ డిమోక్రటిక్ ఇంక్లూజివ్ అలయెన్స్ (ఐఎన్‌డిఐఏ)పేరును ఖరారు**

- రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ
- ఇది బీజేపీ, ప్రతిపక్షాల మధ్య యుద్ధం కాదన్న రాహుల్
- ప్రజల స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం చేస్తోన్న యుద్ధమని వ్యాఖ్య
- ఇండియా గెలిచి... బీజేపీ ఓడిపోతుందని మమత జోస్యం


-2లో

*2024లో జరుగనున్న ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవడానికి 26 ప్రతిపక్ష పార్టీలు ఏకమై పోరాడడానికి సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో బెంగళూరు వేదికగా రెండో రోజు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతిపక్ష కూటమికి ఓ కొత్త పేరును సూచించారు. అయితే.. కూటమికి ఇండియన్ నేషనల్ డిమోక్రటిక్ ఇంక్లూజివ్ అలయెన్స్ (ఐఎన్‌డిఐఏ)పేరును ఖరారు చేసినట్లు నిర్ణయం తీసుకున్నాయి. అయితే.. అలయెన్స్ (కూటమి) అనే పదంపై పునరాలోచన జరపాలని వామపక్ష పార్టీలు కోరినట్లు సమాచారం.*



# జగనన్న తోడు నగదు జమ

- పేదలకు మంచి జరిగే యజ్ఞం సత్ఫలితాలను ఇస్తోంది
- చిరు వ్యాపారుల ముఖాల్లో చిరునవ్వు
- చిరువ్యాపారుల ఉపాధికి ఊతం జగనన్న తోడు
- ఒక్కొక్కరికి ఏటా రూ. 10 వేలు
- సకాలంలో చెల్లిస్తే ఏటా రూ. వెయ్యి అదనం
- 5,10 లక్షల మంది చిరు వ్యాపారుల ఖాతాల్లోకి బటన్ నొక్కి రూ.560.73 కోట్లు జమ చేసిన సీఎం




**పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, అమరావతి**

రాష్ట్రంలో చిరువ్యాపారాలు చేసుకుంటున్న 5,10,412 మందికి సీఎం జగన్ మోహన్ రెడ్డి మంగళవారం బటన్ నొక్కి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.560 కోట్ల వడ్డీలేని రుణాలను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సిఎం ఏమన్నారంటే.. గతంలో రుణం తీసుకొని సకాలంలో చెల్లించిన వారికి ఇచ్చే రుణాలను రూ.11వేల నుంచి రూ.13వేల వరకు పెంచారు. కొత్తగా మరో 56,000 మంది ఈపథకం ద్వారా రుణాలు పొందుతున్నారు. మొత్తంగా ఈ విడతలో 5.10 లక్షల మందికి ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున రూ.549 కోట్ల వడ్డీలేని రుణాలు వారి చేతిలో పెడుతున్నాం. ఇది కాకుండా - మిగతా3లో



## 105 కళాఖండాలను తిరిగి అప్పగించిన అమెరికా

- ఇటీవల అమెరికాలో ప్రధాని మోదీ పర్యటన
- అపురూప వస్తువులు తిరిగిచ్చేస్తామని అమెరికా హామీ
- న్యూయార్క్ లోని భారత కాన్సులేట్ లో కార్యక్రమం
- కళాఖండాల అప్పగింతలు పూర్తి చేసిన అమెరికా అధికారులు

2

## వైసీపీని గద్దె దించడమే తన లక్ష్యం



- టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేసే అవకాశం ఉంది
- సీఎం ఎవరనేది ఫలితాలను బట్టి నిర్ణయిస్తామని వ్యాఖ్య
- ఏపీలో పొత్తులపై పవన్ కీలక వ్యాఖ్యలు..
- టీడీపీ, జనసేన, బీజేపీ కలిసే పోటీచేస్తాయి
- వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఉండాలన్నది జనసేన విధానం
- క్షేత్రస్థాయిలో బలాబలాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయి
- ఎన్నికల సమయంలో సీఎం అభ్యర్థిపై స్పష్టత వస్తుంది
- తమ ప్రాధాన్యత కేవలం వైసీపీని ఓడించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే

**పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, న్యూఢిల్లీ**

ఏపీలో పొత్తులపై మరోసారి ఆసక్తికర కామెంట్స్ చేశారు.. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసే పోటీచేస్తాయంటున్నారు. ఎన్డీయే మిత్రపక్షాల సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన పవన్ కల్యాణ్ పొత్తులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఉండాలన్నది జనసేన విధానం అన్నారు. - మిగతా3లో

## నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను

- వైసీపీ దిక్కులేని పార్టీ అయిపోయింది
- చంద్రయాన్-3 సక్సెస్ తో జగన్ రగిలిపోయాడు....
- కొండపి నియోజకవర్గంలో నారా లోకేశ్ పాదయాత్ర
- కె.అగ్రహారంలో భారీ బహిరంగ సభ
- చంద్రయాన్-3 పేరు నేపథ్యంలో సీఎం జగన్‌పై లోకేశ్ వ్యంగ్యం



**పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, కొండపి**

టీడీపీ అగ్రనేత, మాజీ మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నేడు కొండపి నియోజకవర్గంలో కొనసాగుతోంది. కె.అగ్రహారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. కొండపి ప్రాంతం ప్రాశస్త్యం, దివంగత సీనియర్ నేత దామచర్ల ఆంజనేయులు గురించి, పొగాకు రైతుల గురించి ప్రస్తావించారు. సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించడమే కాదు, కొంచెం హాస్యం కూడా ప్రదర్శించారు. ఇవాళ కొండపి దద్దరిల్లిందని అన్నారు. తన సభకు వచ్చిన భారీ జనసందోహాన్ని చూసి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. చాన్నాళ్లుగా కొండపి తెలుగుదేశం - మిగతా3లో

## ఇంకా వరద గుప్పిట్లోనే దేశ రాజధాని ఢిల్లీ

- ఉత్తరాదిన కుండపోత వానలు
- పలు రాష్ట్రాల్లో వరద బీభత్సం
- గత కొన్నిరోజులుగా ఢిల్లీలో వరద పరిస్థితులు
- ఎడతెరిపి లేని వర్షాలతో ఉప్పొంగుతున్న యమునా నది
- రేపు కూడా భారీ వర్షాలు పడతాయన్న ఐఎండీ

2






## విపక్ష కూటమికి పెట్టిన పేరు ఇండియా

- ప్రకటించిన ఖర్గే
- ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ పేరును ప్రకటించిన ఖర్గే
- భారత ప్రయోజనాలు రక్షించేందుకే తమ కూటమి ఏర్పడిందని వ్యాఖ్య
- పేరు, గుర్తు లేని పార్టీలు ఎన్డీయే భేటీకి వస్తున్నాయని ఎద్దేవా
- ప్రధాని పదవిపై ఆసక్తి లేదు.. ఖర్గే కీలక వ్యాఖ్యలు..

2

## యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం

- భారత్ కు చెందిన దక్షిణ కొరియరాయబారితో ఆర్థిక మంత్రి సమావేశం
- ఏపీ ఆర్థికాభివృద్ధికి అవసరమైన భాగస్వామ్యంపై చర్చ
- ఏపీకి పెట్టుబడులు, యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యంగా బుగ్గన దక్షిణ కొరియా పర్యటన
- ఏపీ ఆర్థికాభివృద్ధికి అవసరమైన అంశాలలో కొరియా భాగస్వామ్యంపై ప్రధానంగా చర్చ
- దక్షిణ కొరియా వ్యాపార విస్తరణకు అవసరమైన ఇండస్ట్రియల్ క్లస్టర్ ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసేందుకు ఏపీ సంసిద్ధతతో ఉంది
- పెట్టుబడులకు అవకాశమున్న ఏ అవకాశాన్నీ ఏపీ వదులుకోదు
- ఏపీకి పెట్టుబడులను తీసుకురావడంలో 'కొట్రా' భాగస్వామ్యమవుతుంది



**పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, అమరావతి**

ఏపీ ఆర్థిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ దక్షిణా కొరియాలో పర్యటిస్తున్నారు. వివిధ వాణిజ్యవేత్తలు, నిపుణులతో సమావేశమవుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పని చేయగల అవకాశాలపై చర్చిస్తున్నారు. వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తూ ఏపీలో అనుసరించే కీలకాంశాలపై అధ్యయనం చేస్తున్నారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తొలుత భారత - మిగతా3లో

# 'సూపర్' డ్యామ్ నిర్మాణంలో వెనక్కి తగ్గని చైనా?

# భారత్‌ను కలవరపెడుతున్న తాజా నివేదికలు!

టిబెట్‌లోని వాస్తవ నియంత్రణ రేఖకు (ఎల్ఏసి) సమీపంలో గల యార్లంగ్-త్సాంగ్‌పో నది (భారతదేశంలో దీనిని బ్రహ్మపుత్ర అని పిలుస్తారు) దిగువ ప్రాంతాలపై 'సూపర్' డ్యామ్‌ను నిర్మించేందుకు చైనా తన ప్రణాళికలను కొనసాగిస్తున్నదంటూ మరోమారు నివేదికలు వెలువడ్డాయి.

**భారత సైనిక స్థావరాల సరిహద్దుకు దగ్గరగా..**

ప్రముఖ భౌగోళికరాజకీయ నిపుణుడు బ్రహ్మ చెల్లానీ నిక్కీ ఇటీవల..చైనా.. ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్టను రహస్యంగా నిర్మించడం సాధ్యం కాదని అన్నారు. కాగా చైనా రూపకల్పనలోని ఈ మెగా ప్రాజెక్ట్ 60 గిగావాట్ల సామర్థ్యం కలిగి భారత సైనిక స్థావరాల సరిహద్దుకు దగ్గరగా ఉంది. కాగా చైనా చేపడుతున్న ఈ ఆనకట్ట నిర్మాణ కార్యకలాపాల నివేదికలు మీడియాలో అప్పుడప్పుడూ కనిపిస్తుంటాయి. ఈ ప్రాజెక్టుల స్థాయిని, భౌగోళిక పరిధిని చైనా ఎప్పుడూ వెల్లడించనందున అవి రహస్యంగానే కొనసాగుతున్నట్లు సమాచారం.



**ప్రపంచంలోనే తొమ్మిదవ అతిపెద్ద నదిపై..**

బ్రహ్మపుత్ర నది కైలాష్ పర్వతం సమీపంలోని అంగ్సీ హిమానీనదంపై ఉద్భవించింది. 3,969-కిలోమీటర్ల పరిధి కలిగివుంది. దీని ఉపనది యార్లంగ్-త్సాంగ్పో వైవిధ్యమైన వాతావరణ, జలసంబంధమైన మండలాలను కలిగి ఉన్న ఒక ప్రధాన నదీ వ్యవస్థగా అలరారుతోంది. ఇది టిబెట్ అటానమస్ రీజియన్ (టీఏఆర్) నుంచి విభిన్న ప్రాంతాల గుండా ప్రవహిస్తుంది. యార్లంగ్ జాంగ్పో బ్రహ్మపుత్రగా భారతదేశంలోకి ప్రవహిస్తుంది. చివరకు బంగ్లాదేశ్‌లో డెల్టాను ఏర్పరుస్తుంది. తూర్పు దిశలో అనేక ఉపనదులను తనలో కలుపుకున్న తరువాత నది ఈశాన్యం వైపుకు మారుతుంది. హిమాలయాల తూర్పు చివర పర్వత ప్రాంతాల మధ్య పెద్ద ఇరుకైన మార్గం గుండా వెళ్లి తిరిగి చైనాను దాటుతుంది. భారత వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)కు ఇరువైపులా 5,000 మీటర్ల పరిధిలో విస్తరించి భారతదేశంలోకి ప్రవేశించినప్పుడు లోతైన గార్జ్ (యార్లంగ్ త్సాంగ్పో (గ్రాండ్ కాన్యన్) ఏర్పడుతుంది. నీటి విడుదల పరంగా చూస్తే ఇది ప్రపంచంలోనే తొమ్మిదవ అతిపెద్ద నది (సెకనుకు 19,825 క్యూబిక్ అడుగులు).

**'ఇది చైనీస్ జలవిద్యుత్ పరిశ్రమకు ఒక చారిత్రాత్మక అవకాశం'**

యార్లంగ్-త్సాంగ్పో/బ్రహ్మపుత్ర వద్ద నది భారతదేశంలోకి ప్రవేశించే ముందు ఉన్న ప్రదేశంలో జలవిద్యుత్ ఉత్పత్తి చేయాలని చైనా యోచిస్తోందని సమాచారం. నవంబర్ 2020లో ఆనకట్ట గురించిన నివేదికలు వెలువడినప్పుడు చైనీస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని టాబ్లాయిడ్ గ్లోబల్ టైమ్స్.. 'చైనా యార్లంగ్-త్సాంగ్పో నదిపై ఒక జలవిద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తున్నది. ఇది ఆసియాలోని ప్రధాన జలాల్లో ఒకటి. ఇది భారతదేశం, బంగ్లాదేశ్ గుండా కూడా వెళుతుంది' అని పేర్కొంది. కాగా పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఆఫ్ చైనా ఛైర్మన్.. 'చరిత్రలో దీనికి సమానమైనది లేదు. ఇది చైనీస్ జలవిద్యుత్ పరిశ్రమకు ఒక చారిత్రాత్మక అవకాశం. ఈ ఆనకట్ట 300 బిలియన్ల ఆదాయాన్ని అందించగలదని' ప్రకటించారు. బీజింగ్ రూపొందించిన స్వచ్ఛమైన శక్తి లక్ష్యాలను చేరుకోవడంలో ఇది సహాయపడుతుందన్నారు. ఈ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన రిపోర్టులు మరోమారు చర్చల్లోకి వచ్చాయి.

**నీటి దోపిడీలో నిమగ్నమైన చైనా**

చైనా తమ దేశంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి కొరతను నివారించేందుకు ఈ నదిని ఉత్తరం వైపు మళ్లించే అవకాశం కూడా ఉందని రిపోర్టులు చెబుతున్నాయి. ఫలితంగా భారతదేశానికి పలు చిక్కులు తలెత్తనున్నాయి. పర్యావరణ సమస్యలు తలెత్తడంతోపాటు బ్రహ్మపుత్ర నీటి ప్రవాహం తగ్గుతుందని పర్యావరణవేత్తలు గగ్గోలు పెడుతున్నారు. చైనా పలు ప్రధాన నదుల నుండి జలవిద్యుత్ ఉత్పత్తి చేయడానికి దాదాపు 100 డ్యామ్‌ల ప్రణాళికలను కలిగి ఉందని భౌగోళిక రాజకీయ విశ్లేషకుడు బ్రహ్మ చెల్లానీ తెలిపారు. టిబెటన్ పీఠభూమి నుండి ప్రవహించే అన్ని ప్రధాన నదులపై బహుళ డ్యామ్‌లను నిర్మింపజేస్తూ నీటి దోపిడీలో చైనా నిమగ్నమై ఉందని ఆయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా యార్లంగ్-త్సాంగ్పో నదిపై పలు ప్రాంతాల్లో చైనా చిన్న డ్యామ్‌లను నిర్మించడం ప్రారంభించింది. ఇప్పుడు అతిపెద్ద ఆనకట్టలను నిర్మించడానికి ప్రణాళికలు జరుగుతున్నట్టు నివేదికలు చెబుతున్నాయి.

**అస్థిరతకు మరింత ఆజ్యం పోస్తూ..**

ఈ ఏడాది జనవరిలో జియోస్పేషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడు డామియన్ సైమన్ పలు ఉపగ్రహ చిత్రాలను పరిశీలించి, టిబెట్‌లోని మబ్జా జాంగ్‌బో (త్సాంగ్‌పో) నదిపై భారత్-నేపాలీ-చైనీస్ సరిహద్దు ట్రైజంక్షన్‌కు ఉత్తరంగా కొన్ని కిలోమీటర్ల దూరంలో డ్యామ్ నిర్మిస్తున్నట్లు ధృవీకరించారు. ఇది ఆనకట్ట నిర్మాణ కార్యకలాపానికి సంబంధం లేనప్పటికీ, ఇది హిమాలయ సరిహద్దులోని పలు విభాగాలలో కొనసాగుతున్న అస్థిరతకు మరింత ఆజ్యం పోస్తున్నదన్నారు. యూఎన్ కన్వెన్షన్ ఆన్ నాన్-నేవిగేషనల్ ఆఫ్ ఇంటర్నేషనల్ వాటర్‌కోర్స్ ఆధారంగా రూపొందించిన అంతర్జాతీయ చట్టం ప్రకారం ఈ నదిలో జోక్యానికి వీటో అవకాశం కల్పించలేదు.

**చైనా ధోరణిపై భారత్ అప్రమత్తం**

2002లో కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ) ప్రకారం చైనా.. యార్లంగ్-త్సాంగ్‌పో/బ్రహ్మపుత్ర జలసంబంధ సమాచారాన్ని మే, అక్టోబర్ మధ్య భారత్‌తో పంచుకోవాలి. తద్వారా వర్షాకాలంలో భారీ ప్రవాహం తలెత్తినప్పుడు భారతదేశం అప్రమత్తం అయ్యేందుకు అవకాశం ఏర్పడుతుంది. అయితే 2017 డోక్లామ్ సరిహద్దు ప్రతిష్టంభన తర్వాత చైనా నది నీటి ప్రవాహ స్థాయిలను భారత్‌తో కమ్యూనికేట్ చేయడాన్ని అకస్మాత్తుగా నిలిపివేసింది. ఈ నేపథ్యంలో చైనా ధోరణి విషయంలో భారత్ అప్రమత్తమైంది. ప్రస్తుతం యార్లంగ్-త్సాంగ్పో-బ్రహ్మపుత్ర మార్గంలో చైనా చేపడుతున్న ఆనకట్ట నిర్మాణం పెరుగుతున్న ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింతగా పెంచే అవకాశం ఉందని పర్యావరణవేత్తలు అంటున్నారు.

## ఇంకా వరద గుప్పిట్లోనే దేశ రాజధాని ఢిల్లీ



గత కొన్నిరోజులుగా కుండపోత వానలు, వరదలతో ఉత్తరాది రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు, వరదలు ఇప్పటికీ వీడలేదు. యమునా నది మహోగ్ర రూపం ఇంకా కొనసాగుతూనే ఉంది. వారం రోజులుగా వరద గుప్పిట్లోనే ఉన్న ఢిల్లీ నగరం.... భారీ వర్షాలు కురుస్తూనే ఉండడంతో ఇప్పట్లో జల దిగ్బంధనం నుంచి బయటపడే పరిస్థితులు కనిపించడంలేదు. దేశ రాజధానిలోని ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. ఐపీ ఫ్లైఓవర్ వద్ద డ్రెయిన్ పొంగిపొర్లుతోంది. దాంతో రాజ్ ఘాట్ నుంచి నిజాముద్దీన్ వరకు మురికినీటితో నిండిపోగా, ఆ మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు, ఢిల్లీకి ఇంకా వానలు తొలగిపోలేదని, రేపు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. అటు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఝార?ండ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మరో 5 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# విపక్ష కూటమికి పెట్టిన పేరు ఇండియా

బెంగుళూరు వేదికగా మంగళవారం రెండో రోజు విపక్షాల ఐక్యత భేటీ జరిగింది. 2024 ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ సమావేశానికి కాంగ్రెస్ సహా 26 ప్రతిపక్ష పార్టీలు, అగ్ర నేతలు హాజరయ్యారు. సీట్ల పంపకం, ఉమ్మడి కార్యాచరణ, తదితరాలపై కూటమి కీలక చర్చలు జరిపారు. ఈ క్రమంలో విపక్షాల భేటీలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.

విపక్ష ఫ్రంట్‌కు ఇండియా (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్) అని నామకరణం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ప్రకటించారు. బెంగళూరులో ఏర్పాటు చేసిన విపక్షాల సమావేశం ఈ రోజు సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా హాజరైన నేతలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ... విపక్షాల సమావేశానికి హాజరైన 26 పార్టీల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ తదుపరి సమావేశం ముంబైలో ఉంటుందని తెలిపారు. తాము పాట్నాలో మొదటి సమావేశం ఏర్పాటు చేసినప్పుడు తమ కూటమిలో 16 పార్టీలు ఉన్నాయని, ఇప్పుడు బెంగళూరులో 26 పార్టీలు వచ్చాయన్నారు.

ఈ దేశ ప్రజల ప్రయోజనాలను రక్షించేందుకు తమ కూటమి ఏర్పడిందన్నారు. దేశాన్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో అందరం చేతులు కలిపామన్నారు. ఈ సమావేశంలో విపక్ష నాయకులు అందరూ మంచి సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. కొన్ని రాష్ట్రాల్లో కూటమిలోని పార్టీల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకుంటామన్నారు. పదకొండు మందితో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని ధ్వజమెత్తారు. విపక్ష నాయకులపై సీబీఐ, ఈడీలతో దాడులు చేయిస్తోందన్నారు. ప్రతిపక్షాలు అంటే మోదీకి భయం పట్టుకుందన్నారు. ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు వస్తున్నాయని చెబుతున్నారని, కానీ ఆ పార్టీలు అన్నీ రిజిస్టర్ అయినవేనా? అని ప్రశ్నించారు. పేరు, గుర్తు లేని పార్టీలతో ఎన్డీయే సమావేశం జరుగుతోందన్నారు.




ప్రధానమంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి లేదని ఖర్గే స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారం కోసం పాకులాడటం లేదని, దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు, సామాజిక న్యాయాన్ని కాపాడేందుకే తామంతా కలిశామని ఖర్గే పేర్కొన్నారు.

'కాంగ్రెస్‌కు అధికారం లేదా ప్రధాని పదవిపై ఆసక్తి లేదు. ఈ విషయాన్ని ఇప్పటికే చెన్నైలో స్టాలిన్ బర్త్‌డే సందర్భంగా చెప్పాను. ఆ వ్యాఖ్యలకు మేము కట్టుబడి ఉన్నాం. ప్రస్తుతం ఈ భేటీలో 26 ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. 11 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాం. బీజేపీ స్వయంగా 303 స్థానాల్లో గెలుపొందలేదు. అధికారంలోకి వచ్చేందుకు మిత్రపక్షాల ఓట్లను ఉపయోగించుకున్న కాషాయ పార్టీ.. ఆ తర్వాత వారిని విస్మరించింది' అని ఖర్గే మండిపడ్డారు.

మరోపక్క విపక్షాల భేటీకి దీటుగా ఎన్డీయే మంగళవారం ఢిల్లీలో సమావేశం కానుంది. ఏకంగా 38 మిత్రపక్షాలతో కలిసి మెగా పోటీ భేటీ తలపెట్టింది. ఈ సమావేశంలో ఎల్జేపీ, హిందూస్తానీ అవామ్ మోర్చా వంటి కొత్త పార్టీలు పాల్గొంటాయని ఇప్పటికే బీజేపీ వెల్లడించింది. అతి కీలకమైన 2024 లోక్‌సభ ఎన్నికల ముందు ఇక హస్తిన, బెంగళూరు వేదికలుగా జరుగుతున్న అధికార, విపక్ష కూటముల పోటాపోటీ భేటీల మీదే ఇప్పుడిక అందరి కళ్లూ నిలిచాయి.

# పరువు నష్టం కేసు.. సుప్రీం ముందుకు రాహుల్ గాంధీ!


**'మోదీ' వ్యాఖ్యలపై రాహుల్ కు రెండేళ్ల జైలు శిక్ష విధించిన సెషన్స్ కోర్టు**

**ఈ తీర్పును సమర్థించిన గుజరాత్ హైకోర్టు**

**దీన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో రాహుల్ పిటిషన్**

**ఈ నెల 21న విచారణ జరిపేందుకు అంగీకరించిన ధర్మాసనం**

'మోదీ' ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. జులై 21న విచారణ చేపడుతామని వెల్లడించింది. ఈ కేసులో సెషన్స్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షను నిలిపివేయాలంటూ రాహుల్ వేసిన స్టే పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు ఇటీవల కొట్టేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును రాహుల్ ఆశ్రయించారు. ఈ అప్పీలుపై అత్యవసర విచారణ



జరపాలని ధర్మాసనాన్ని రాహుల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోరారు. ఈ నెల 21న లేదా 24న దీనిపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. దీంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై ఈ నెల 21న విచారణ జరిపేందుకు అంగీకరించింది. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పరువునష్టం కేసు నమోదైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు రాహుల్ కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ మార్చిలో తీర్పు చెప్పింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం పార్లమెంటు సభ్యులు ఏదైనా కేసులో దోషిగా తేలి.. కనీసం రెండేళ్ల శిక్ష పడితే అనర్హత వేటు పడుతుంది. దీంతో ట్రయల్ కోర్టు తీర్పు వెలువడిన 24 గంటల్లోనే రాహుల్‌పై అనర్హత వేటు వేస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఈ నేపథ్యంలో సెషన్స్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ గుజరాత్ హైకోర్టును రాహుల్ ఆశ్రయించారు. అయితే రాహుల్ గాంధీకి కిందికోర్టు శిక్ష విధించడం సరైనదేనని హైకోర్టు పేర్కొంటూ, ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో రాహుల్ ఇప్పుడు సుప్రీంకోర్టు గడపతొక్కారు.

## ఇండియానే కాదు, చైనాను కూడా వర్షాలు వణికిస్తున్నాయి



ప్రస్తుతం భారత్‌లోని ఉత్తరాది ప్రాంతం భారీ వర్షాలకు, వరదలకు వణుకుతుండగా, చైనాలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో గల మైన్‌యాంగ్ సిటీ నీట మునిగింది. భారీ వర్షాల కారణంగా మైన్‌యాంగ్‌లోని ఒక బ్రిడ్జిపైకి చేరుకున్న నీరు కిందకు ప్రవహిస్తోంది. వరద బాధిత ప్రాంతాల్లోని 40 వేల మంది బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఇదేవిధంగా చైనాలోని చోంగ్‌కింగ్ నగర పరిధిలో 9,700 మంది తుపాను బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక అధికారులు ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు. మీడియా ఏజెన్సీ షిన్హువా తెలిపిన వివరాల ప్రకారం చోంగ్‌కింగ్ పరిధిలోని 41 ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. తుపాను కారణంగా పలు ప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. వాన్‌ఝోవూలో రికార్డు స్థాయిలో అత్యధికంగా 227 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. వాన్‌ఝోవూ విపత్తు నియంత్రణ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 300 హెక్టార్లలోని పంటపొలాలు నీట మునిగాయి. ఇ?ళ్లు నీట మునగడంతో వందల మంది నిరాశ్రయులుగా మారారు. వరదల్లో చిక్కుకున్న 1,700 మందిని రెస్క్యూ బృందాలు కాపాడి, సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

## 105 కళాఖండాలను తిరిగి అప్పగించిన అమెరికా



ప్రాచీన కాలం నుంచి భారత్ విలువైన వస్తు సంపదకు నిలయమన్న సంగతి తెలిసిందే. అయితే, కొన్ని శతాబ్దాలుగా అనేక విలువైన కళాఖండాలు దేశం దాటి పోయాయి. కోహినూర్ వజ్రం, టిప్పు సుల్తాన్ ఖడ్గం వంటి వెలకట్టలేని వస్తువులు ఈ కోవలోకి వస్తాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. వివిధ సందర్భాల్లో భారత్ నుంచి తరలించిన 105 కళాఖండాలను అమెరికా తిరిగి అప్పగించింది. ఇవాళ న్యూయార్క్ లోని భారత కాన్సులేట్ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో భారత రాయబారి తరణ్ జిత్ సింగ్ సంధూకు వాటిని అమెరికా అధికారులు అందజేశారు. ఈ అపురూప వస్తువుల్లో తూర్పు భారతదేశానికి చెందినవి 47, మధ్య భారతదేశానికి చెందినవి 22, ఉత్తర భారతదేశానికి చెందినవి 6, దక్షిణ భారతదేశానికి చెందినవి 27, పశ్చిమ భారతదేశానికి చెందినవి 3 ఉన్నాయి. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించడం తెలిసిందే. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో, ఆ కళాఖండాలను తిరిగి భారత్ కు ఇచ్చేస్తామని అమెరికా హామీ ఇచ్చింది.

## ఇక ఇండియా వర్సెస్ ఎన్డీయే



**బెంగళూరు:** బీజేపీ తన అధికారం కోసం దేశాన్ని ఆక్రమిస్తోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం ధ్వజమెత్తారు. బెంగళూరులో ఏర్పాటు చేసిన విపక్షాల సమావేశం ఈ రోజు సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా హాజరైన నేతలను ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ.. ఇది బీజేపీ, ప్రతిపక్షాల మధ్య యుద్ధం కాదని, ఇది ప్రజల స్వాతంత్ర్యం కోసం, స్వేచ్ఛ కోసం చేస్తోన్న యుద్ధమన్నారు. తమ యాక్షన్ ప్లాన్ ను తదుపరి జరగనున్న ముంబై సమావేశం సందర్భంగా వెల్లడిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే వర్సెస్ 'ఇండియా' (I-N-D-I-A)గా పోరు ఉంటుందని ప్రకటించారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే, ఇండియా మధ్య పోరు ఉంటుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. మా ఇండియా'ను ఎన్డీయే ఛాలెంజ్ చేస్తుందా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా గెలుస్తుందని, బీజేపీ ఓడిపోతుందని జోస్యం చెప్పారు. విపక్ష నేతల పైకి బీజేపీ సీబీఐ, ఈడీని ప్రయోగిస్తోందని ఆరోపించారు. తొమ్మిదేళ్లలో బీజేపీ ప్రతి వ్యవస్థను నాశనం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. రైల్వే వ్యవస్థను కూడా నాశనం చేశారన్నారు.

## దారుణం.. తాజ్‌మహల్ చూసేందుకు వచ్చిన టూరిస్ట్‌ను వెంబడించి.. ఇనుపరాడ్లతో దాడి




**లక్నో:** ఉత్తర ప్రదేశ్‌లో ఘోర ఘటన వెలు గుచూసింది. ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను చూసేందుకు వచ్చిన ఓ పర్యాటకుడిపై స్థానిక యువకులు విచక్షణారహితంగా దాడి చేశారు. పర్యాటకుడిని వెంబడించి మరీ కర్రలు, ఇనుపరాడ్లతో చితకబాదారు. ఇదంతా మంగళవారం ఉదయం జరగ్గా.. దాడికి సంబంధించిన దృశ్యాలు ఓ షాప్‌లోని సీసీటీవీ ఫుటేజీలో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది. న్యూఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి తాజ్‌మహల్ చూసేందుకు ఆదివారం ఆగ్రా వచ్చాడు. ఈ క్రమంలో తాజ్‌గంజ్ ప్రాంతంలోని బసాయ్ చౌకీ వద్ద కారులో వెళ్తుండగా పక్కన నడుచుకుంటూ వెళ్తున్న భక్తులను తన వాహనం తాకింది. పర్యాటకుడు కారు ఆపి వాళ్లకు క్షమాపణలు చెప్పాడు. అయినా వారు వినిపించుకోకుండా దుర్భాషలాడుతూ దాడికి దిగారు. వారి నుంచి తప్పించుకునేందుకు భయంతో అతడు దగ్గర్లోని ఓ స్వీట్ షాప్‌లోకి పరుగెత్తాడు. అతన్ని వెంబడించిన దుండగులు షాప్‌లోకి చొరబడి కర్రలు, ఇనుప రాడ్లతో దాడికి తెగబడ్డారు. తప్పు అయ్యింది, క్షమించాలని వేడుకున్నా వదల్లేదు. కొంత సమయం పాటు అతన్ని చితకబాది అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీనిపై పోలీసులు స్పందిస్తూ.. ఈ ఘటనలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమలో ఒకడిని కారుతో ఢీ కొట్టాడన్న కారణంతోనే దాడి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు నిందితులపై కఠిన చర్యలు తీసకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. తాజ్‌మహల్ గొప్ప పర్యటక ప్రాంతమని, దీనిని చూసేందుకు రోజు వేలల్లో టూరిస్టులు వస్తుంటారని, ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు.

# జగనన్న తోడు నగదు జమ


- మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది మే వరకు వారు వడ్డీ రూపంలో కట్టిన రూ.11.03 కోట్లను తిరిగి ఇవాళ వాళ్ల బ్యాంకు అకౌంట్లలో వెనక్కి ఇస్తున్నాం. దీంతో పాటు రూ.549.70 కోట్ల రుణంతో కలుపుకుని ఇస్తున్నాం. ఇప్పటివరకు 15,87,492 మంది చిరు వ్యాపారులందరికీ వడ్డీ లేనిరుణం కింద రూ.2955 కోట్లు ఇవ్వగలిగాం. వీరిలో ఒక్కసారి బ్యాంకుల నుంచి రుణం తీసుకుని దాన్ని తిరిగి చెల్లించి మరలా రుణం తీసుకున్నవారు 13,29,011 మంది ఉన్నారు. వీరంతా సున్నావడ్డీ పొందుతున్నారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత వరుసగా నాలుగో ఏడాదిలో కూడా జగనన్న తోడు నిధులు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించి, ఈ పథకం సక్సెస్ అవడానికి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులకు పథకం యొక్క ప్రయోజనాలను అందజేస్తున్న వార్డు, సచివాలయం మెంబర్లకు వాలంటీర్లకు,మెప్మా, సెర్ప్ అధికారులకు సీఎం జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని సీఎం జగన్ పేర్కొన్నారు. లబ్ధిదారులకు రుణాలు అందిస్తున్న బ్యాంకర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే ఆరు విడతలుగా చిరు వ్యాపారాలకు ప్రభుత్వ రుణాలు అందజేశామని ఇప్పుడు ఏడో విడత రుణ పంపిణీ చేశామని సీఎం జగన్ పేర్కొన్నారు. చిరు వ్యాపారులకు మేలు చేసేలా వడ్డీలేని రుణాలు ఇచ్చే కార్యక్రమం దేశం లో ఎక్కడా జరగడంలేదని జగన్ అన్నారు.

జగనన్న తోడు పథకం ద్వారా 15.31 లక్షల మంది చిరువ్యాపారులకు ఇంతవరకు సున్నావడ్డీ కింద రూ.74.69 కోట్లు చెల్లించి లబ్ధి చేకూర్చాం. ఫుట్‌పాత్‌ల మీద, వీధుల్లో తోపుడుబండ్ల మీద పండ్లు, కూరగాయలు, వస్తువులు, ఆహారపదార్థాలు అమ్ముకునేవారు, రోడ్ పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తున్నవారు, గంపలు, బుట్టలతో వస్తువులు అమ్మేవారు, ఆటోలు, సైకిళ్లపై వెళ్లి వ్యాపారం చేసేవారితో పాటు చేనేత కార్మికులు, సాంప్రదాయ




చేతివృత్తులకళాకారులు, ఇత్తడి పనిమీద బ్రతికేవారు, బొబ్బిలి వీణలు తయారు చేసేవాళ్లు, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, కళంకారీ, తోలుబొమ్మలు తయారు చేసేవాళ్లు, లేసు వర్కర్స్.. అందరికీ ఈ పథకం ఉపయోగపడుతుంది.

చిరు వ్యాపారాలు చేసుకుంటూ పొరపాటున ఎవరికైనా జగనన్న తోడు అందకపోతే వారు గ్రామ సచివాలయాలను సంప్రదించాలని సూచించారు. ఈ సంవత్సరం మరో 56 వేల మందికి జగనన్న తోడు అందిస్తున్నామని జగన్ తెలిపారు. అంతేకాదు 11.03 కోట్ల వడ్డీ రియంబర్స్మెంట్ కూడా అందిస్తున్నట్టు సీఎం జగన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 2295 కోట్లు వడ్డీ లేని రుణం అందించామని జగన్ పేర్కొన్నారు.

**పాదయాత్రలో కళ్లారా చూసి..**

నా 3,648 కిలోమీటర్ల పాదయాత్రలో స్వయంగా నా కళ్ళారా చూశాను. చాలాచోట్ల ఫుట్‌పాత్ వ్యాపారులను, బండ్లమీద టిఫిన్‌లు అమ్ముకుంటున్నవారితో కలిసి మాట్లాడాను. వ్యాపారం కోసం వాళ్లకు రూ.1000 ఆ రోజు పెట్టుబడుకై ప్రైవేటు వ్యాపారుల దగ్గర తీసుకుంటే రూ.100 కట్ చేసుకుంటే.. సాయంత్రానికి రూ.1000 వెనక్కివ్వాలని అడిగేవాళ్లు. అంత దారుణమైన పరిస్థితిలో ఉండేవారు. అలాంటి వారికి వ్యాపారం చేసుకోవడం కష్టం. డబ్బులు పుట్టవు, ఇచ్చేవాళ్లు ఉండరు కాబట్టి... వేరే గత్యంతరం లేక వడ్డీవ్యాపారుల మీదే బ్రతికాల్సిన పరిస్థితి. దీనివల్ల నెలకు రూ.10 వడ్డీ ఇవ్వాల్సిన పరిస్థితి. రూ.5, రూ.6 వడ్డీకి దొరికితే అదృష్టంగా భావించాల్సిన పరిస్థితి.ఇదంతా నా కళ్లారా చూసి.. వాళ్ల పరిస్థితులను మార్చాలన్న ఆరాటం నుంచి ఈ జగనన్న తోడు అనే పథకం పుట్టింది. ఈ ప్రభుత్వంలో అర్హత ఉన్నవారు ఏ ఒక్కరూ మిగిలిపోకూడదు... ప్రతి ఒక్కరికీ మంచి జరగాలన్న తపన, తాపత్రయ పడే ప్రభుత్వం మనది. ఈ పథకం ద్వారా మంచి జరిగినవారందరికీ ఇంకా ఎక్కువ మంచి చేసే అవకాశం దేవుడి దయ వలన రావాలని కోరుకుంటున్నానని సీఎం పేర్కొన్నారు.

## మంత్రితో విభేదాలు.. జగన్‌కు ఫిర్యాదు చేసిన పిల్లి సుభాష్ చంద్రబోస్

రామచంద్రపురం నియోజకవర్గం వైసీపీలో కుమ్ములాటలు తారస్థాయికి చేరుకున్నాయి. ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణల మధ్య కొన్నిరోజులుగా ఘర్షణ వాతావరణం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా పిల్లి సుభాష్ చంద్రబోస్.. మంత్రిపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ కు ఫిర్యాదు చేశారు. అధినేతతో దాదాపు అరగంట పాటు భేటీ అయి, నియోజకవర్గంలో మంత్రి కారణంగా తాను, తన వర్గీయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారని తెలుస్తోంది. ఇటీవలే తన అనుచరుడు శివాజీపై మంత్రి అనుచరుడు దాడి చేశారని ఫిర్యాదు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలో వైసీపీలో రోజురోజుకు విభేదాలు పెరుగుతున్నాయి. ద్రాక్షారామంలో ఎంపీ వర్గీయులు సమావేశమై.. రానున్న ఎన్నికల్లో సుభాష్ చంద్రబోస్ తనయుడు సూర్య ప్రకాశ్ కు టిక్కెట్ ఇవ్వాలని, మంత్రి వేణుగోపాలకృష్ణకు ఇస్తే ఓడిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం మంత్రి సమక్షంలో ఆయన అనుచరుడు... మున్సిపల్ వైస్ చైర్మన్ శివాజీపై దాడి చేశారు. కాలర్ పట్టుకొని నిలదీశారు. శివాజీ.. సుభాష్ చంద్రబోస్ వర్గీయుడు. ఈ నేపథ్యంలో పిల్లి సుభాష్ చంద్రబోస్ అధినేతకు ఈ రోజు ఫిర్యాదు చేశారు.

## వైసీపీని గద్దె దించడమే తన లక్ష్యం

- మొదటి పేజీ తరువాయి



టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తులతో 2014లో కలిసి పోటీ చేశాయని.. 2019లో విడిపోవడం జరిగిందన్నారు. మళ్లీ బీజేపీ, జనసేన కలిసినా.. టీడీపీ, బీజేపీ మధ్య అండర్‌స్టాడింగ్ ఇష్యూ ఉందన్నారు. వాళ్ల సమస్యలపై మాట్లాడటం సరికాదన్న పవన్ కల్యాణ్ కచ్చితంగా కలిసి పోటీ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్డీయే సమావేశానికి హాజరవడానికి జనసేనాని పవన్ కల్యాణ్ ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే. హస్తినలో ఓ జాతీయ మీడియాతో ఆయన మాట్లాడుతూ పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి పోటీ చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఎవరు అవుతారనేది ఎన్నికల ఫలితాలను బట్టి నిర్ణయిస్తామని చెప్పారు. సీఎం ఎవరు కావాలనేది ప్రజలు నిర్ణయిస్తారని తెలిపారు. తమకు అండగా ఉండే వారినే ప్రజలు కోరుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదని... వైసీపీని గద్దె దించడమే తన లక్ష్యమని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అందరం కలిసి పోరాడాలని చెప్పారు.

పవన్ తాజా వ్యాఖ్యలతో ఏపీలో పొత్తులపై చాలా వరకు క్లారిటీ వచ్చినట్టయింది. టీడీపీతో కలిసి పోటీ చేస్తామనే విషయాన్ని ఇప్పటి వరకు పవన్ ప్రకటించని సంగతి తెలిసిందే. అయితే, ఢిల్లీ వేదికగా పొత్తుపై స్పష్టమైన సంకేతాలు ఇవ్వడంతో ఏపీ రాజకీయాలు శరవేగంగా మారిపోయే పరిస్థితి ఉంది. మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంపై కూడా పవన్ స్పందించారు.. సీఎం ఎవరనేది సమస్య కాదన్న పవన్.. జనసేన కేడర్ నన్ను సీఎంగా చూడాలనుకుంటున్నారన్నారు. క్షేత్రస్థాయిలో బలాబలాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయన్న పవన్ కళ్యాణ్.. ఎన్నికల సమయంలో సీఎం అభ్యర్థిపై స్పష్టత వస్తుందన్నారు. తమ ప్రాధాన్యత కేవలం వైసీపీని ఓడించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమేనని పవన్ స్పష్టం చేశారు. ఆధార్ లాంటి వ్యక్తిగత డేటా ఎందుకు ఇవ్వాలని చర్చ జరుగుతున్న సమయంలో ఏపీలో నెలకు ఐదు వేలకు రిక్రూట్ చేసిన ప్రైవేటు వ్యక్తులు డేటా సేకరిస్తున్నారని ఆరోపించారు పవన్ కల్యాణ్. ఐరిష్, ఆధార్, బ్యాంక్ అకౌంట్స్ లాంటి సెన్సిటివ్ డేటాను తెలంగాణలో స్టోర్ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఇష్యూ ఉందన్నారు. మౌలిక వసతులు పూర్తిగా లేవని, రైతులకు మద్దతు ధర రావడం లేదన్నారు పవన్. ఉద్యోగులకు సక్రమంగా జీతాలు రావడం లేదు. ఇలాంటివి ప్రశ్నించడానికి జనసేన ముందుకొచ్చిందని%ా% దీనికి ప్రజామద్దతు కూడా ఉందన్నారు పవన్.

## నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను.

- మొదటి పేజీ తరువాయి

పార్టీకి కంచుకోటగా ఉందని తెలిపారు. "వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, వల్లూరమ్మ ఆలయం ఉన్న పుణ్యభూమి కొండపి. కొండపి రూపురేఖలు మార్చిన గొప్ప నేత దామచర్ల ఆంజనేయులు గారు. పొగాకు రైతుల కష్టాలు చూసి కొండపిలో పొగాకు బోర్డు ఏర్పాటు చేసింది స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ గారు. పవిత్రమైన కొండపి నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని వివరించారు.

**సజ్జలను పిలిచి చితకబాదాడు!**

చంద్రయాన్ 3 సక్సస్ అయ్యింది. జగన్ కి కోపం వచ్చింది. మొన్న జగన్ టీవీ చూస్తుంటే ఇస్రో చంద్రయాన్ 3 సక్సస్ అయ్యింది అనే వార్త వచ్చింది. ఆ వార్త చూసి జగన్ కి విపరీతమైన కోపం వచ్చింది. దాంతో టీవీ పగలగొట్టేశాడు. వెంటనే ప్యాలస్ బ్రోకర్ సజ్జలని పిలిచి చితకబాదాడు.

పాపం, జ్జలకి అర్ధం కాలేదు అసలు నన్ను ఎందుకు తిడుతున్నాడు అనుకున్నాడు. భయపడుతూనే ఏం జరిగింది సార్ అన్నాడు సజ్జల. చంద్రయాన్ అని పేరు పెడితే ఏం పీకావ్? అధికారంలో ఉన్నది మనమా? చంద్రబాబా? అని అడిగాడు. జగన్యాన్ అని పేరు పెట్టకపోతే ఇస్రో దగ్గరకి జేసీబీ పంపుతాం అని వార్నింగ్ ఇవ్వాలి కదా అన్నాడు. అక్కడికి జేసీబీ పంపితే మనం జీవితాంతం చిప్పకూడు తినాల్సిందే సార్ అన్నాడట సజ్జల.

**ఉపాధ్యాయుడ్ని చంపారు...**
**ఎస్సైపై స్టేషన్ లోనే దాడిచేశారు!**

సైకో జగన్ పాలనలో బడిలో పాఠాలు చెప్పే మాస్టారుకి భద్రత లేదు. ఆఖరికి పోలీస్ స్టేషన్ లో పోలీసులకు కూడా భద్రత లేదు. అంగన్వాడీ టీచర్లకు కూడా రక్షణ లేదు. పెద్ద సైకోని చూసుకొని చిన్న సైకోలు రెచ్చిపోతున్నారు.



విజయనగరం జిల్లా రాజాంలో ఎంతో మంచి పేరు ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణని వైసీపీ నేతలు బొలెరోతో గుద్దారు. కొన ఊపిరితో ఉన్న మాస్టారుని రాడ్లతో కొట్టి, కళు పొడిచి చంపేశారు. ఆ దుర్మార్గులను టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే శిక్షిస్తాం.

ఇంకో పిల్ల సైకో ఏకంగా పోలీస్ స్టేషన్ లోనే ఎస్ఐ పై దాడి చేశాడు. సూళ్లూరుపేటలో దళిత ఎస్ఐ రవిబాబు అతని డ్యూటీ చేశారు. రౌడీషీట్ లో ఉన్న వైసీపీ నేత సునీల్ రెడ్డిని కౌన్సిలింగ్ కి పిలిచారు. కానీ, ఆ సునీల్ రెడ్డి ఏకంగా దళిత ఎస్ఐ రవిబాబుపై దాడి చేశాడు. పైగా ఎస్ఐ పై రివర్స్ కేసు పెట్టాడు. పోలీసులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటి?

**కొండపిని అభివృద్ధి చేసింది టీడీపీ**

కొండపిలో సింహం డోలాబాలవీరాంజనేయస్వామి గారు, సత్య జోడి ఉన్నారు. ఈ ఇద్దరూ నాతో పోరాడి నిధులు సాధించారు. 2014-19 వరకూ రూ.1500 కోట్లతో కొండపిని అభివృద్ధి చేసింది టీడీపీ. నియోజకవర్గంలో డబుల్ రోడ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, అసలు రోడ్లు లేని గ్రామాలకు తారురోడ్లు, పేదలకు ఇళ్లు, వంతెనలు, రూ.60 కోట్లతో తాగునీటి పథకం ఇలా చెప్పుకుంటూ పోతే ఒక రోజు పడుతుంది. కానీ తన్నే దున్నపోతు ప్రభుత్వం వచ్చిన తరువాత కొండపికి ఏం చేసింది? గుండు సున్నా.

**కొండపిలో వైసీపీ దిక్కులేని పార్టీ అయిపోయింది**

ప్రశాంతంగా ఉండే కొండపిని అరాచకాలకు అడ్డాగా మార్చేశారు. కొండపిలో వైసీపీ ఒక దిక్కులేని పార్టీ. మొదటి ఇంఛార్జ్ దోపిడీకి జనం జడుసుకున్నారు. రెండో ఇంఛార్జ్ వచ్చాడు. ఆయన దెబ్బకి ప్రజలు, సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇతర ప్రాంతాలకు పారిపోయే పరిస్థితి వచ్చింది. త్వరలో మూడో ఇంఛార్జ్ రాబోతున్నాడు. అక్కడితో ఆగదు... ఎన్నికల లోపు నాలుగో ఇంఛార్జ్ కూడా రావడం ఖాయం.

స్వామిగారు మన సింహం... వచ్చే ఎన్నికల్లోనూ గెలిపించండి మన సింహం స్వామి గారు చేసిన తప్పేంటి? తన నియోజకవర్గం అభివృద్ధి గురించి పోరాడటం తప్పా? అభివృద్ధి చెయ్యమని అడగటం తప్పా? ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని నిలదీయడం తప్పా? ఒక దళిత ఎమ్మెల్యే పై అక్రమ కేసులు పెట్టి వేధించారు. ఆఖరికి ఆయన చొక్కా చింపి అవమానించారు. అయినా మన సింహం స్వామి గారి డైలాగ్ ఒక్కటే... ఫ్లూటు జింక ముందు ఊదు సింహం ముందు కాదు.

2024లో స్వామి గారిని భారీ మెజారిటీ తో గెలిపించండి, కొండపిని అభివృద్ధిలో నెంబర్ వన్ చేస్తాం. టీడీపీ నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను. అందరికీ వడ్డీతో సహా చెల్లిస్తా. కొండపిలో ఉన్నా కంబోడియా పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా.

## జగన్ 30 లక్షల ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారు: చినరాజప్ప

**ఇప్పటికే టీడీపీకి చెందిన లక్ష ఓట్లు తొలగించారని ఆరోపణ**
**వాలంటీర్లతో వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారని ఆగ్రహం**
**ఈ సమాచారాన్ని ప్రయివేటు సంస్థలకు ఇస్తున్నారని విమర్శ**




ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ నేత చినరాజప్ప సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ... జగన్ ప్రతిపక్షాలకు చెందిన 30 లక్షల ఓట్లను తొలగించే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే తమ పార్టీకి చెందిన లక్ష ఓట్లను తొలగించారన్నారు. ఇప్పుడు వాలంటీర్లతో వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారని, ఈ సమాచారాన్ని ప్రయివేటు సంస్థలకు ఇస్తున్నారని ఆరోపించారు. ఓటరు పరిశీలనకు వాలంటీర్లను ఉపయోగిస్తున్నారని ధ్వజమెత్తారు. వాలంటీర్ల ద్వారా సమాచారం సేకరించే కుట్ర జరుగుతోందన్నారు. జగన్ ఓటు హక్కును కూడా కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ఇందులో భాగంగా ప్రతిపక్షాల ఓట్ల తొలగింపుకు కుట్ర చేస్తున్నారన్నారు.

## సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రవీంద్రరాజు

**అమరావతి:** ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు రవీంద్రరాజు, జనరల్ సెక్రటరీ అప్పలనాయుడు.. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కొత్త కార్యవర్గంతో కలిసి ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో కలిశారు. కార్యక్రమంలో ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, ఏపీ రెవెన్యూ జేఏసీ చైర్మన్ వి ఎస్ దివాకర్, సీఆర్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం

- మొదటి పేజీ తరువాయి



రాయబారీ హెచ్.ఈ. అమిత్ కుమార్‌తో రాజేంద్రనాథ్ సమావేశమయ్యారు. ఏపీ ఆర్థికాభివృద్ధికి అవసరమైన అంశాలలో కొరియా భాగస్వామ్యంపై ప్రధానంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి దిశగా కొరియాతో కలిసి పని చేసే అవకాశాలపైనా పరస్పరం చర్చించుకున్నారు. దక్షిణ కొరియా వ్యాపార విస్తరణకు అవసరమైన ఇండస్ట్రియల్ క్లస్టర్ ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసేందుకు ఏపీ సంసిద్ధతతో ఉందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు సహా సీ ఫుడ్ పై మరింత అవగాహన పెంచే బ్రాండింగ్ అంశంలో కలిసి ముందుకు సాగనున్నట్లు భారత్‌కు చెందిన సౌత్ కొరియా రాయబారి అమిత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాయాబర కార్యాలయ ప్రతినిధి కె.స్వప్నిల్ తొరాట్ పాల్గొన్నారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ సీఎఫ్ఓ సహా సంబంధిత ప్రముఖులతో ఆర్థిక మంత్రి బుగ్గన భేటీ అయ్యారు. ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో మరింతగా కలిసి పని చేసే అవకాశాలపైనా ప్రధానంగా మంత్రి చర్చించారు. అందుకు ఐసీసీకే కూడా సానుకూలంగా స్పందించింది. పెట్టుబడులకు అవకాశమున్న ఏ అవకాశాన్నీ ఏపీ వదులుకోదన్నారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.అందుకు అవసరమైన పరస్పర సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కొరియా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో గ్లోబల్ సీఎఫ్ఓ పంకజ్ శ్రీ వాత్సవ, బీకేఎల్ పార్ట్ నర్ జాంగ్ బీక్ పార్క్, టాగివ్ వ్యవస్థాపకులు, సీఈవో పంకజ్ అగర్వాల్, సేజ్ స్ట్రాటజీస్ సీఈవో ఇంబం చోయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్..కొరియా ట్రేడ్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ ప్రతినిధులను కలిశారు.ఏపీకి పెట్టుబడులను తీసుకురావడంలో 'కొట్రా' భాగస్వామ్యమవుతుందని మంత్రి వెల్లడించారు. కొట్రాకు బెంగుళూరులో నెట్ వర్క్ కార్యాలయం ఉన్న నేపథ్యంలో అక్కడి నుంచి పూర్తి సహకారం అందిస్తామని ఆ ఏజెన్సీ మంత్రి బుగ్గనకి తెలిపింది. పర్యటన అనంతరం కొట్రా ప్రతినిధులు ఏపీకి వచ్చి అవసరమైన సహకారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తారని డైరెక్టర్ జనరల్ హియో జిన్వోన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చో ఈనం, డిప్యూటి డైరెక్టర్ జో యాండ్, రీసెర్చ్ టీమ్ డైరెక్టర్ హాంగ్ చంగ్సెక్, అసిస్టెంట్ మేనేజర్ పార్క్ మనిజోంగ్ పాల్గొన్నారు. దక్షిణా కొరియాలోని ప్రముఖ విశ్వవిద్యాలయమైన సామ్యూక్ లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నేతృత్వంలోని అధికారుల బృందం పర్యటించింది. ఆంధ్రప్రదేశ్ లో కొరియన్ లాంగ్వేజ్ ల్యాబ్ ల ఏర్పాటుపై సామ్యూక్ విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ హ్యున్ హీ కిమ్ తో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చర్చించారు. కొరియన్ భాష నేర్చుకోవడం వలన ఆంధ్రప్రదేశ్ యువతకు విదేశాలు, కొరియాలో మరిన్ని ఉపాధి అవకాశాలు పెంచడమే తమ లక్ష్యమని మంత్రి బుగ్గన పేర్కొన్నారు. వొకేషనల్ విద్యకు సంబంధించి సామ్యూక్ విశ్వవిద్యాలయం ఏపీకి అవసరమైన సహకారం అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కొరియన్ భాష నేర్చుకోవడం వలన ప్లేస్ మెంట్లను మరింతగా పెంచవచ్చన్నారు. విద్యార్థుల మార్పిడితో యువతకు మరిన్ని అవకాశాలను కల్పించే మార్గాలను అన్వేషించే బాధ్యతను సామ్యూక్ విశ్వవిద్యాలయం 'ఎస్పీటీసీ'కి కేటాయించింది. ఈ కార్యక్రమంలో సామ్యూక్ విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ హ్యున్ హీ కిమ్, ఇంటర్నేషనల్ ఎఫైర్స్ డీన్ జియెన్ షిన్, లైఫ్ సైన్సెస్ లో పోస్ట్ -డాక్టోరల్ పరిశోధకులు ఎస్. ఉమావతి, ఫార్మాలో పోస్ట్ -డాక్టోరల్ పరిశోధకులు ఏ.వి. ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## నీతి ఆయోగ్ టాప్ లిస్ట్‌లో వైఎస్సార్ జిల్లా.. అభినందనల వెల్లువ

**ఢిల్లీ:** వైఎస్సార్ జిల్లాకు నీతి ఆయోగ్ ప్రశంసలు దక్కాయి. ప్రతీ ఏటా విడుదల చేసే ర్యాంకింగ్స్‌లో..




ఆకాంక్షాత్మక జిల్లాల మెరుగైన ఫలితాలు సాధించిన జాబితా టాప్-5లో మూడో స్థానంలో నిలిచింది వైఎస్సార్. తద్వారా అభినందనలు అందుకుంటోంది. అభివృద్ధి చెందుతున్న జిల్లాలు, అభివృద్ధి చెందుతున్న దేశానికి పట్టుకొమ్మలంటూ నీతి ఆయోగ్ మొదటి నుంచి ప్రకటించుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో ఈ జాబితాలో వైఎస్సార్ జిల్లా మూడో స్థానం నిలవడం విశేషం. ఇక.. నీతి ఆయోగ్ ఏటా ప్రకటించే ఎగుమతుల సన్నద్ధత సూచీ ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ మరోసారి తన స్థానాన్ని మెరుగుపర్చుకుంది. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెరీ సోమవారం విడుదల చేసిన 2022కు సంబంధించిన ర్యాంకుల్లో 59.27 పాయింట్లతో ఏపీ ఎనిమిదో స్థానంలో నిలిచింది. గతేడాది తొమ్మిదో స్థానంలో ఉన్న మన రాష్ట్రం మరోస్థానం ఎగబాకింది.

# పలు రంగాల్లో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన సీఎం

- **గ్రామ సచివాలయాలు ఏర్పాటు తో ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు**
- **ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**




ఆముదాలవలస, బూర్జ పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జూలై 18: దేశ చరిత్రలోనే పాలనలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని, దేశమంతా ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం మండలం ఉప్పిన వలస గ్రామంలో సుమారు 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని స్పీకర్ ప్రారంభించారు. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందిస్తున్న సేవలు, అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. సచివాలయం ద్వారా కల్పిస్తున్న సేవలను గ్రామస్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతిలో సాగు పట్ల అవగాహన కల్పించేలా చొరవ చూపాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటికే వచ్చాయన్నారు. సచివాలయాల వలన ప్రతి సంక్షేమ పథకం అర్హత గల ప్రతి ఒక్కరికి నిజాయితీగా దక్కు తున్నాయన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఏపీ నిలిచిందని అన్నారు. పెన్షన్ల పెంపు మొదలుకొని, లక్షలాది ఉద్యోగాల కల్పన, రైతు భరోసా, అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, నాడు- నేడు, విప్లవాత్మక మార్పులతో ఆరోగ్యశ్రీ,, వైయస్సార్ వాహన మిత్ర, చేయూత, మత్స్యకార భరోసా,కాపు నేస్తం లాంటి ఎన్నో కార్యక్రమాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు.కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా నవరత్నాలు పేరుతో పేదలందరికీ ఇండ్లు అందజేసి దేశ వ్యాప్తంగా సీఎం మన్ననలు పొందారని చెప్పారు.సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు విరివిగా సేవలందిస్తున్నాయన్నారు జల జీవన్ మిషన్ ద్వారా మండలంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్ణేన నాగేశ్వరరావు, జడ్పిటిసి బెజ్జీపురం రామారావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణం నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, డి సి సి బి డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు మండల పార్టీ కన్వీనర్ వెంకట్రావు స్థానిక నాయకులు శ్రీనివాసరావు,వైస్ సర్పంచ్ కరణం అనిల్ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల వస్తువుల ధరలు తగ్గించాలి...




పార్వతీపురం మన్యం జిల్లా పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: నిత్యవసర వస్తువులు ధరలు మరియు ఆకుకూరల ధరలు పప్పు దినుసుల ధరలు తో పాటు మిగతా ధరలు తగ్గించాలని కోరుతూ కొమరాడ తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన మంగళవారం జరిగింది. నిరసన కార్యక్రమం అనంతరం తహసిల్దార్ రాధాకృష్ణ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నిరసన కార్యక్రమం అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి గిరిజన సంఘము నాయకులు రామారావు వెంకటేష్ మాట్లాడుతూ ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల కూరగాయల పైన ఆకుకూరలపైన పప్పు దినుసులు పైన ప్రతిరోజు కూడా రేట్లు పెరుగుతూ ఉంటే అడ్డుకట్టే వేసే పరిస్థితి లేదని దీనివల్ల సామాన్య ప్రజలు బజార్ కెళ్ళి అటు కూరగాయలు ఇటు పప్పు దినుసులు ఇతర వస్తువులు కొనుక్కోలేని పరిస్థితిలో ఇబ్బంది పడుతున్నారని ఒకవైపు సంక్షేమ పథకాలు పేరున కుడి చేతికి డబ్బులు ఇస్తూఇంకోపక్క ఎడమ చేతితో నిత్యవసర వస్తువుల రేట్లు పెంచుతూ సంక్షేమ పథకాలకు ఇచ్చిన డబ్బులు దోచుకునే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో ఈరోజు రైతు బజార్లకు గాని వెళ్తే కిలో టమాట పళ్ళు 150 నుండి 200 వరకు కొనుక్కునే పరిస్థితుందని అలాగే పచ్చి మిరపకాయలు కూడా 180 రూపాయల వరకు కేజీ కొనుక్కుని పరిస్థితి ఉందని అలాగే బెండకాయలు దొండకాయలు బీరకాయలు, చిక్కుడుకాయలు కూడా మార్కెట్లో కొనలేని విధంగా రేట్లు పెంచుకుంటూ పోతున్నారని అలాగే వీటితో పాటు వివిధ రకాల పప్పులు రేట్లు కూడా బాగా పెంచుకుంటూ పోతున్నారని ఇలా నిత్యవసర వస్తువులు రేట్లు పెంచుతూ ఉంటే సామాన్య ప్రజలు ఎలా బతుకుతారని ఇదే కాదు ఈరోజు పెట్రోలు డీజీలు గ్యాస్ రేట్లు అలాగే విద్యుత్ చార్జీ రేట్లు బస్సు చార్జీలు పెంచుతూ ఉండటం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని కావున వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని పెంచిన కూరగాయల రేట్లు నిత్యవసర వస్తువుల రేట్లు పప్పు దినుసులు రేట్లు తో పాటు పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు అన్ని తగ్గించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సామాన్య ప్రజలు పౌష్టికాహారం తినే విధంగా చర్యలు తీసుకోవాలని ఈరోజు సిపిఎం పార్టీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పరశురాంపురం సర్పంచ్ మజ్జి కిరణ్ అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అధికారి కాశీ విశ్వనాథ్ గారు మరియు జి శ్రీరాములు పోల్ నాయుడు రాము ప్రసాదు వాసు గణపతి మధు లక్ష్మణరావు పాల్గొన్నారు.

# పంట పొలాలకు సాగు నీరు కాలువ గుండా సాగేది ఎప్పుడు...



వంగర, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జూలై 18: వంగర మండలంలో మడ్డువలస ప్రాజెక్టు నుండి పంట పొలాలకు నీరు పంపించే కాలువలు పూర్తిగా పుడికపోయి ఉన్నాయి, మడ్డువలస ప్రాజెక్టుకు కుడి, ఎడమల కాలువలు పూర్తిగా చెట్లు, తుప్పలు, డొంకలతో నిండిపోయి ఉన్నాయి, ఇంతగా పూడికలతో నిండిపోయి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించక పోవటంతో కాలువలు ఆకారం కోల్పోయినట్టు దర్శనమిస్తున్నాయి, కాల్వల పరిస్థితి దారుణంగా ఉండటంవల్ల సాగు భూములకు మడ్డువలస ప్రాజెక్టు నుండి ఈ ఖరీఫ్ సాగుకు నీరందించేందుకు రానున్న రోజుల్లో రిజర్వాయర్ నుంచి నీటిని విడిచిపెట్టినప్పుడు సకాలంలో ఆయకట్టు పొలాలకు సాగునీరు పరిస్థితులు కనిపించడం లేదని ఈ కాల్వలను చూస్తే అనిపించక తప్పదు, రిజర్వాయర్లో ప్రధాన రెగ్యులేటర్ పనులు చేపట్టేందుకు ప్రాజెక్ట్ అధికారులు రిజర్వాయర్లో ఉన్నటువంటి నీరు అంతటినీ బయటకు విడిచిపెట్టిన విషయం విధితమే, గత వారం దినాలుగా ప్రాజెక్ట్ నుంచి నీటిని బయటకు పోకుండా రెగ్యులేటర్ లోని తలుపులను దింపివేసి నీటిని నిల్వ చేస్తున్నారు, మరి కొన్ని రోజులలో నీటిని కుడి మరియు ఎడమ కాలువల నుంచి నీటిని విడిచి పెట్టనున్నట్లు సంబంధిత అధికారులు తెలియజేస్తున్న విషయం తెలిసిందే, ఖరీఫ్ మొదలై రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఈ ప్రాజెక్టు క్రింద భూములకు ఒక సెంటు భూముకైనను నిరంధించలేని సంగతి తెలిసిందే, ఈ ప్రాజెక్ట్ ఆయకట్టు పొలాలకు నీరందిస్తే, విజయనగరం శ్రీకాకుళం జిల్లాలలోని వంగర, రేగిడి, సంతకవటి, జి శిఖడం, పొందూరు, లావేరు ఆరు మండలాల్లో 3077 ఎకరాలకు మడ్డువలస ప్రాజెక్టు నుంచి సాగునీరు అందించాల్సి ఉంటుంది, ప్రాజెక్టులో నీరు ఇప్పుడిప్పుడే చేరుతుండటం వల్ల మీరు విడిచిపెట్టడం సకాలంలో జరుగుతుందా, మీరు అందటానికి ఆలస్యం కానుందా అన్నది ఇప్పటికే చెప్పలేకపోతున్నాం, ఎడమ కాల్వకు మరి కొద్ది రోజుల్లో నీరు అందించేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కాల్వ నుండి ఒక్క వంగర మండలం వరకే నీరు అందించే వీలుంటుంది. అదే కుడి ప్రధాన కాలువ నుండి 5 మండలాల్లో గల సుమారు 29వేల ఎకరాలకు సాగు భూములకు నిరంధించటానికి కనీసం ప్రాజెక్టులో 50 మీటర్ల గ్రేస్ వరకు నీరు చేరితే తప్ప కాలవ ద్వారా నీరు అందించే అవకాశం లేదు, ప్రస్తుత వర్షాలకు నారుమల్లు వరకు రైతులకు ఇబ్బంది లేకపోయినా దమ్ములు పట్టే సమయానికి కాల్వల నుండి నీరందిస్తే తప్ప ఉబాలు కావు అన్నది చెప్పక తప్పదు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు మా రైతులపై శ్రద్ధ చూపి మాకు సాగునీరుకు నిరంతస్తారని పత్రిక ముఖముగా తెలియపరిచారు.

## సురక్ష సేవలు వినియోగించుకోవాలి



గజపతినగరం, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: గజపతినగరం మండలం తుమ్మికాపల్లి గ్రామంలో జగనన్న సురక్ష సేవలను వినియోగించ ుకోవాలని తుమ్మికాపల్లి గ్రామ సర్పంచ్ బెల్లాన త్రినాధరావు కోరారు. మంగళవారం గజపతినగరం మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలన్న లక్ష్యంతోనే పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. పలువురికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో అక్రమాలు జరగకుండా చూడాలి



దత్తిరాజేరు, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: దత్తి రాజేరు మండలం చుక్కపేట గ్రామంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటరు జాబితాలో అక్రమాలు జరగకుండా చూడాలని టిడిపి దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం దత్తిరాజేరు మండలంలోని చుక్కపేట గ్రామంలో టిడిపి మండల పార్టీ సమావేశం జరిగింది. కొత్త ఓటర్లను చేర్పించడంతోపాటు మహాశక్తి పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బలిజిపేట లో జగనన్న సురక్ష




బలిజిపేట, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం వెంగాపురం సచివాలయం పరిధిలో మంగళవారం మండల అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ప్రజలకు అధికారిక దృవీకరణ పత్రాలను పంపిణీ చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగినది.

## బొబ్బిలిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



బొబ్బిలి, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: బొబ్బిలి మున్సిపాలిటీ 5వ సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. సురక్ష కార్యక్రమంలో భాగంగా 10వ సచివాలయ పరిధిలో వారం రోజులు పాటు ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు సర్వే చేపట్టి ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు కోసం నమోదు చేయగా మంజూరు కాబడిన ధ్రువీకరణ పత్రాలును ఎమ్మెల్యే శంబంగి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో డిప్యూటీ సీఎం



సాలూరు, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జూలై 18: సాలూరు పట్టణం శ్రీరామకాలనీ లో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర హాజరై లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ కన్వీనర్ గిరి రఘు, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, కాలనీ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాచిపెంట గురుకుల బాలికల పాఠశాల స్కూల్ విద్యార్థుల తో: డిప్యూటీ సీఎం



పాచిపెంట, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: సాలూరు నియోజకవర్గం పాచిపెంట లో ఉన్న మినీ గురుకుల బాలికల పాఠశాల ను మంగళవారం డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక. రాజన్నదొర సందర్శించించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కొంత సమయం సరదాగా డిప్యూటీ సీఎం రాజన్నదొర మాట్లాడుతూ అక్కడ వసతులు మరియు సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో గ్రూపు ఫోటో దిగారు. ఈ కార్యక్రమం లో అధికారులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో విత్ రఘునాథ్ యాదవ్...

**జోడో యాత్రకు విశేష స్పందన**

**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్షంగా పాదయాత్ర**



శేర్లింగంపల్లి హాఫీజ్ పెట్ పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: హాఫీజ్ పేట్ డివిజన్ లో సోమవారం రోజు సాయంత్రం కాంగ్రెస్ పార్టీ హత్ సే హాత్ జోడో విత్ రఘునాథ యాదవ్ కార్యక్రమాన్ని రాష్ట్ర యువ నాయకులు రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 80 పరిసర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. యాత్ర ప్రేమ్ నగర్, మార్తాండ నగర్, హనీఫ్ కాలనీ మొదలగు కాలనీల మీదుగా సాగింది. దేశంలోనే హైటెక్ నగరంగా చెప్పుకొని హైదరాబాద్, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చూస్తే మాత్రం మాటలకే పరిమితమైందని స్థానిక ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ సభల్లో చెప్పు మాటలకూ ప్రస్తుత వాస్తవానికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. అభివృద్ధి పేరుతో చెరువులు, నాళాలు కబ్జాలు చేయడం వాటిపై ఉన్నా ద్యాస స్థానిక సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్షంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసిన మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ స్ఫూర్తితో నేడు మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో హత్ సే హత్ జోడో విత్ రఘునాథ్ యాదవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలనుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాక్బుల్, సలీం, హమీద్, సలీం, భారత్ యాదవ్, రాజేష్ యాదవ్, కిరణ్ రెడ్డీ, యూసుఫ్, ముష్రాఫ్, జీవన్, పవన్ హనీఫ్, రషీద్, జావీద్, షరీఫ్, అఖిల్, సుకుమార్, అజయ్, నవీన్ మదన్ కుమార్, అరుణ్ పటేల్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



శేరిలింగంపల్లి మియాపూర్ పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: పీసీసీ ప్రతినిధి ఎస్ సత్యం రావు ఆదేశాల మేరకు హఫీజ్పేట్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు కెటిఆర్ రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, వెంకటేష్, బిక్షపతి, శ్రీశైలం, మహేష్, శ్రీనివాస్, జనార్దన్, రాఘవేంద్ర , భరత్ గాంధీ రెడ్డి, అనిల్ రావు యూత్ కాంగ్రెస్ నాయకులు అఫ్రోస్, జాన్, ప్రశాంత్, సతీష్, వెంకటేష్, మని, భాను, భాలు, దుర్గా రెడ్డి, విశాల్ యాదవ్, సనిత్, అచ్యుత్, ఈశ్వర్, ప్రభు మహిళా కాంగ్రెస్ నాయకురాలు భాగ్యలక్ష్మి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: తహసీల్దార్ రాజశేఖర్



పాచిపెంట, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జూలై 18: జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాందున పాఠశాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాచిపెంట తహసిల్దార్ రాజశేఖర్ సూచించారు. మండల కేంద్రంలో ఉన్న మినీ గురుకులం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాఠశాల సిబ్బందిని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. భోజనం రుచికరంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేసారు. మెనూ ప్రకారం పౌష్టికహారం అదించే విషయంలో లోటు పాట్లు లేకుండా నాణ్యమైన పౌష్టికహారం విద్యార్థులు అందించాలని తహసిల్దార్ రాజేశేఖర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.

# చదువే లక్ష్యం కావాలి



పార్వతిపురం మన్యం జిల్లా, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జూలై 18: విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ ఎంవీఆర్ కృష్ణాజీ పిలుపు నిచ్చారు. ఈమేరకు పార్వతీపురం లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాల వసతి గృహంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులుగా మన బ్రతుకులు మార్చుకోవాలంటే చదువు ఒక్కటే పరిష్కారం అని తెలిపారు. చక్కగా చదువుకోవడం ద్వారా ఉపాధి తో పాటు మంచి పౌరులుగా తయారౌతారని అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం.రత్న కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ దశలో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సభ్యులు గంగాధర్రావు, సంతోష్, చంద్ర మౌళి తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సు కు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అధ్యక్షత వహించారు.

## ఇంటింటి సర్వేలో రాజకీయ నేతలు సహకరించాలి



గజపతినగరం, పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, జులై 18: గజ పతినగరం తహసిల్దార్ కార్యాలయంలో త్వరలో ఓటర్ల జాబితా తయారీపై జరిగే ఇంటింటి సర్వేలో రాజకీయ నాయకులు సహకరించాలని ఎన్నికల ఉప తహసీల్దార్ సతీష్ కోరారు. మంగళవారం మధ్యాహ్నం గజ పతినగరం తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులపై తన సూచనలు, సలహాలు అందజేయాలని అన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.